# నే మోసపోతీ

చక్కన్ని చక్కన్ని ఎంత చక్కన్నీ
సుద్ద కుంట్లోన ఎంత చక్కన్నీ
సౌక్కుతా సోలుతా బిచ్చమడిగేనూ
ఆనంద మాడుతా అన్నమడిగేనూ
వరికూ డొల్లడే వాసాల జోగి
సొద్ద కూడొల్లడే చక్కన్ని జోగి
కొర్ర కూడొల్లడే కావిని జంగాము
ఏమి ఒల్లని జోగి యాలొస్తివయ్యా
వరికూటి లేకీ వెన్న కావలెనూ
కొర్రకూటి లేకీ కోడి కావలెనూ
సొద్దకూటి లేకీ చల్ల కావలెనూ
ఏమి ఒల్లని జోగి యాలొస్తివయ్యా
ఇల్లడుగ పరుపడుగ ఇల్లాలినడుగు
మగ్గల్ల పరుపడుగ మగనాలినడుగు
మానిపండ్లు తిన్నా ఓ మోసగాడ
మగనాలి పొందుకీ యాలొస్తివయ్యా
కండ్ల కాటుక చూచి పండ్లెరుపు చూసీ
నువు నవ్వే నవ్వులకీ నే మోసపోతీ

Keywords: rAyalaseema jAnapada pATalu, rAyalasImа visurrAti pATalu, rAyalaseema jAnapada sAhityam



PDF created with pdfFactory trial version www.pdffactory.com